


బాధ్యత పెద్దది భత్యం చిన్నది

- పని భారంతో సమగ్రశిక్ష ఉద్యోగుల ఇబ్బందులు
- చాలీచాలని వేతనంతో సతమతం
- ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని విన్నపం
- జిల్లా వ్యాప్తంగా 452 మంది ఉద్యోగులు



జనగామలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు (ఫైల్)



రఘునాథపల్లి, జూన్ 22: ప్రభుత్వ పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. ఉద్యోగ భద్రత లేక నిత్యం ఆందోళనలో విధులు నిర్వహిస్తున్నారు. చాలీచాలని వేతనంతో నానా అవస్థలు పడుతున్నారు. 2012లో సమగ్రశిక్ష అభియాన్‌లో సీఆర్పీల వ్యవస్థ అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా సీఆర్పీలు పని చేస్తున్నారు. డిగ్రీ, బీఈడీ పూర్తిచేసినా వారికి అందే వేతనం అంతంత మాత్రమే. సమాన పనికి సమాన వేతనం అందించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. రెగ్యులర్ ఉపాధ్యాయుల కన్నా ఎక్కువ విధులు నిర్వర్తిస్తున్నా గత ప్రభుత్వం వారి చాకిరీని గుర్తించలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా కనీస వేతనం అందించడంతో పాటు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేస్తుందేమోనని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

జిల్లాలో 452 మంది సమగ్రశిక్ష ఉద్యోగులు

జిల్లాలోని 12 మండలాల్లో 452 మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన సమగ్రశిక్ష ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఎమ్మార్సీల్లో సీఆర్పీలుగా 43 మంది, ఎంఎస్ కో-ఆర్డినేటర్లుగా 10 మంది, కంప్యూటర్ ఆపరేటర్లుగా 12 మంది, ఐఆర్పీలుగా 20 మంది, పీటీఐలుగా 54 మంది, మెసెంజర్లుగా ఏడుగురు, ఏవైపీలుగా 10 మందితో కలిపి మొత్తం 156 మంది ఉన్నారు. వీరితో పాటు డీపీవో కార్యాలయం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో మరో 296 మంది పని చేస్తున్నారు. 2012లో గత ప్రభుత్వం కలెక్టర్ చైర్మన్‌గా రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటిస్తూ బీఈడీ పూర్తి చేసి, టెట్ పాసైన అభ్యర్థులను సీఆర్పీలుగా నియమించింది. అప్పటి నుంచి అనేక సర్వేలు, పాఠశాలలో ఫోర్త్‌క్లాస్ సిబ్బంది పనులు సైతం చేసే విధంగా వారి సేవలను వినియోగించుకుంటున్నారు. 2012లో రూ.5500లతో ప్రారంభమైన వేతనం ప్రస్తుతం రూ.19,500కు చేరుకుంది. 12 సంవత్సరాల నుంచి విద్యాశాఖలో వెట్టి చాకిరీ చేస్తున్నామని, ప్రస్తుతం ఇస్తున్న వేతనం కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోవడం లేదని, రోజు రోజుకూ పని భారం పెరిగి మానసిక ఒత్తిడికి గురవుతున్నామని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రూ.28 వేల కనీస వేతనం ఇవ్వాలని కోరుతున్నారు.

ఉద్యోగుల విధులు..

- బడి మానేసిన పిల్లలను తిరిగి చేర్పించాలి.
- ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయుడు సెలవులో వెళ్లినపుడు విద్యార్థులకు పాఠాలు బోధించాలి.
- పాఠశాలలకు, కాంప్లెక్స్ పాఠశాలలకు అనుసంధానంగా ఉంటూ మౌలిక వసతులు కల్పించాలి.
- పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు సకాలంలో విద్యార్థులకు అందేలా చూడాలి.
- నెలలో ఒకసారి తప్పనిసరిగా కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలలను సందర్శించి పాఠశాల ముగింపు వరకు ఉండాలి.
- సందర్శించిన పాఠశాలల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి.
- జిల్లాలో 6-14 సంవత్సరాల పిల్లల వివరాలను సేకరించాలి.
- తన క్లస్టర్ పరిధిలో ఉన్న పాఠశాలలను ప్రతీ రోజు ఒకటి చొప్పున సందర్శించాలి.
- ఉదయం ప్రార్థన సమయానికి విధిగా అక్కడ ఉండాలి.
- ఎంత మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరైంది లెక్కరాసుకోవాలి.
- ఆ తర్వాత తరగతి గదులలో అటెండెన్స్ తీసుకోవాలి.
- మధ్యాహ్న భోజన అమలు, పర్యవేక్షణ, పాఠశాలల పని తీరుపై ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలి.
- వీటితో పాటు అదనంగా బియ్యం పంపిణీ, పుస్తకాల పంపిణీ, విద్యార్థులకు ఆధార్ కార్డుల నమోదు చేస్తున్నారు.

డిమాండ్లు..

- కనీసం వేతనం రూ.19,500 నుంచి రూ.28 వేలకు పెంచాలి.
- ఉద్యోగ భద్రత కల్పించి మహిళా సీఆర్పీలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి.
- పాఠశాలలను సందర్శించినప్పుడు టీఏ, డీఏలతో పాటు సెల్‌ఫోన్ ఇంటర్నెట్ చార్జీలను చెల్లించాలి.
- స్టేషనరీ, జిరాక్స్, రవాణా ఖర్చులకింద ప్రతీ నెల రూ.2 వేలు అదనంగా ఇవ్వాలి.

ప్రభుత్వం స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలి..



- గోలి రవీందర్ రెడ్డి, ఎంఎస్ కోఆర్డినేటర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సమగ్రశిక్ష కాంట్రాక్టు సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు టైం స్కేల్ వర్తింపజేయాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రూ.28 వేల కనీస వేతనం చెల్లించడంతో పాటు ఇఎస్ఐ వర్తింపజేయాలి. టీఏ, డీఏలు చెల్లించాలి. సెప్టెంబరు 2023లో హైదరాబాద్‌లో మేము చేసిన ధర్నాకు మద్దతు పలికిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరమే స్పందించి మా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలి.

ప్రసూతి సెలవులు ఇవ్వాలి..

- చుక్కని జ్యోతి, సమగ్రశిక్ష జిల్లా జేఏసీ ప్రతినిధి



సమగ్రశిక్ష మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి. ఇతర వెసులుబాట్లను కల్పించాలి. గత సంవత్సరం మేము చేపట్టిన రిలే నిరహార దీక్షల సమయంలో కాంగ్రెస్ నాయకులు మాకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి.

అర్హతలు ఉన్నవారిని రెగ్యులరైజ్ చేయాలి..



- తాడూరి రమేష్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షుడు

విద్యా వనరుల కేంద్రాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేస్తున్న సీఆర్పీలు, ఎంఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూ టర్ ఆపరేటర్లను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. విధి నిర్వహణలో మృతి చెందిన వారికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.

చదువుపై ఇష్టం పెంచుకోవాలి

కస్తూర్బా విద్యార్థులకు కలెక్టర్ సూచన



విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

రఘునాథపల్లి, జూన్ 22: విద్యార్థులు చదువు పట్ల ఇష్టం పెంచుకొని ఉత్తమ ఫలితాలు సాధించి అత్యుత్తమ స్థాయికి ఎదగాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు. శనివారం ఆయన ఖిలాషాపూర్ కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, ఇతర వసతి సౌకర్యాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద విద్యార్థినులకు అన్ని వసతులు కల్పించి నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి కేజీబీవీలను ఏర్పాటు చేసిందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం కలెక్టర్ తరగతి గదులు, సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినులు నిద్రించే గదులకు దోమలు రాకుండా ఉండేందుకు మెష్ డోర్‌లు ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ డీఈని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, పంచాయతీ రాజ్ శాఖ డీఈ సిహెచ్.శ్రీనివాస్, నోడల్ అధికారి రఘునందన్ రెడ్డి, కేజీబీవీ ఇన్‌చార్జీ ఎస్‌వో సునీత, ఉపాధ్యాయులు ప్రభ, వినోద, దేవి, రామలక్ష్మీ ఉన్నారు.

నేటి నుంచి పాలిసెట్ సర్టిఫికెట్ల పరిశీలన

జనగామ కల్చరల్, జూన్ 22: పాలిసెట్-24 లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 23 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభమవుతుందని జిల్లా కేంద్రం లోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 23, 24, 25 తేదీలలో ఉదయం 10 గంటలకు సర్టిఫికెట్లతో తమ కళాశాలలో హాజరు కావాలని సూచించారు.

అంగన్‌వాడి టీచర్లకు శిక్షణ ప్రారంభం

జనగామ కల్చరల్, జూన్ 23: జిల్లాలోని అంగన్‌వాడి టీచర్లకు శనివారం జాతీయ నూతన విద్యావిధానం-2020పై శిక్షణ ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. శిక్షణలో భాగంగా ప్రియదర్శిని, పూర్వ ప్రాథమిక విద్య కరదీపికను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ శిక్షణ తరగతులు మూడు రోజుల పాటు కొనసాగుతాయన్నారు. శిక్షణ అనంతరం అంగన్‌వాడి టీచర్లు విద్యార్థులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని సూచించారు. ప్రతీ పిల్లవానికి అంకెలు, ఆంగ్ల అక్షరాలు, గణిత భావనలు నేర్పించాలన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి వారికి సరైన, సమాన అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో కె.రాము, జిల్లా సంక్షేమాధికారి జయంతి, సీడీపీవో రమాదేవి, కన్వీనర్లు రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

WANTED
Wanted High School Social Studies and Science
Primary English & Social Teachers
Others: PET's
CHAITANYA MODEL HIGH SCHOOL PARKAL,
CELL: 7337069698

WANTED
High School :- English, Social Studies
Others :- PET'S
Date of Interview : 24-06-2024
Timings : 10 am to 4 pm
• Free Transportation Facility from Tri Cities to Parkal
SHARADA VIDYALAYAM HIGH SCHOOL PARKAL
Cell : 9652177306, 6300947774

విద్యార్థులు డ్రగ్స్‌కు బానిస కావొద్దు

సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

జనగామ కల్చరల్, జూన్ 22: విద్యార్థులు డ్రగ్స్‌కు బానిస కావొద్దని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కొనుక్కున్నా, అమ్మినా, నిల్వ ఉంచుకున్నా, రవాణా చేసినా నేరమవుతుందన్నారు. మద్యం, డ్రగ్స్ వాడడం మూలంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తప్పు చేసిన వారు పెద్దవారైనా, చిన్నవారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటే ప్రిన్సిపాల్‌కు కానీ, పోలీసులకు గానీ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మంచాల రవీందర్, ఇ.జ్యోత్స్న, రాగల్ల శ్రీహరి, ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

'నీట్' విద్యార్థులకు న్యాయం చేయాలి



జనగామ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

జనగామ కల్చరల్, జూన్ 22: 'నీట్' నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జనగామ చౌరస్తాలో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాథోడ్‌తో పాటు జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ మాట్లాడుతూ దేశంలో అతి ప్రాముఖ్యమైన నీట్ నిర్వహణ పట్ల కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూడడమంటే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడమేనన్నారు. మళ్లీ పరీక్ష నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇన్ని సంవత్సరాలలో ఎప్పుడూ లేని విధంగా పరీక్షా ఫలితాలు విడుదల కావడమంటే కేంద్ర ప్రభుత్వ చేతకానితనమేనన్నారు. ఇలాంటి మోసపూరిత పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దన్నారు. తక్షణమే ఏటీఏ సంస్థను రద్దు చేసి తిరిగి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విఘ్నేష్, లవకుమార్, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో

నీట్ మళ్లీ నిర్వహించాలి...

సాధిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

జనగామ రూరల్ : వైద్య విద్యకు సంబంధించిన ప్రవేశ పరీక్ష (నీట్)ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సాధిక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సాధిక్ ఆలీ ఆధ్వర్యంలో శనివారం జనగామ ఆర్టీసీ చౌరస్తా వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షకు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సాధిక్ ఆలీ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ అవడంతో కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయని, ఇందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు మాచర్ల భిక్షపతి, రాజమౌళి, నాయకులు అంకుశావళి, యాకూబ్, అన్వర్, సంపత్, దీప్తి, మసీబుర్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ చౌరస్తాలో నిరాహార దీక్షలో పాల్గొన్న సాధిక్ అలీ తదితరులు

WANTED
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను.
ఎలాంటి అనుభవము అవసరం లేదు.
జీతము : 25,000/- వేల పైన ఉంటుంది.
Cont : 7893523475

WANTED FACULTY
Junior Lecturers
MATHS & PHYSICS
JEE/EAPCET LEVEL Min. 5 Years Experience
RESIDENTIAL CAMPUS INCHARGE
School PET (2)
WARDENS BOYS (4) & GIRLS (4)
Interested Candidates attend Walk – in interview along with Original Certificates
Interviews Monday and Tueasday 9.00am to 5.00pm at
Venue: Shivani Junior College (Boys Campus)
Opp: Near KU Police Station Bheemaram, Hanumakonda
Cell No.: 6281938394, 8074590766
Shivani
Planning + Hardwork = Success
EDUCATIONAL INSTITUTIONS, Hanumakonda & Warangal

పాలకుర్తిలో డీసీపీ పర్యటన



పాలకుర్తి చౌరస్తాలో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న డీసీపీ రాజమహేంద్ర నాయక్

పాలకుర్తి, జూన్ 22 : నూతన డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్ర నాయక్ మొదటిసారి శనివారం పాలకుర్తికి వచ్చారు. వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్యతో కలిసి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. సిబ్బంది పని విధానాన్ని పరిశీలించారు. ఎస్సై సాయిప్రసన్నకుమార్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, ఎంత మంది సిబ్బంది ఉన్నారు? ఏమైనా పెండింగ్ కేసులు ఉన్నాయా.. అని తెలుసుకున్నారు. సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. అంతకుముందు పాలకుర్తి చౌరస్తాలో పర్యటించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా పని చేయాలని ఆదేశించారు. మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రావాలని ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ రూల్స్‌ను ప్రజలు ఖచ్చితంగా పాటించాలన్నారు. లైసెన్స్ లేకపోయినా, ట్రిబుల్ రైడింగ్ చేసినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై లింగారెడ్డి, పోలీసులు భాస్కర్, సంపత్ ఉన్నారు.

బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



వర్జీనియాలో మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా

జనగామ కల్చరల్, జూన్ 22: ఎన్ని అవాంతరాలు ఎదురైనా బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన అమెరికాలోని వర్జీనియాలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాజకీయ విలువలు లేని కాంగ్రెస్ నాయకులు పార్టీ మారాలని తనపై ఒత్తిడి తెస్తున్నారని, గడిచిన ఆరు నెలల్లో తనపై నాలుగైదు కేసులు నమోదు చేశారని, విచారణ పేరుతో కమిటీలు వేశారని, తనతో పాటు భార్య నీలిమ, కొడుకు అనురాగ్‌పై కూడా కేసులు పెట్టారని అన్నారు. అయినా భయపడేది లేదని, ఎన్ని కేసులైనా ఎదుర్కొంటానని అన్నారు. బీఆర్ఎస్‌లోకి రాకముందు జేఏసీతో కలిసి తెలంగాణ కోసం పని చేశానని, అప్పుడు కూడా కేసులు నమోదయ్యాయని, కేసులు తనకేమీ కొత్త కాదని అన్నారు. కాళేశ్వరం అద్భుత ప్రాజెక్టు అని, అవగాహన లేమితో కొందరు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కేసీఆర్‌కు శ్వాస, ధ్యాస తెలంగాణేనన్నారు. అమెరికాలోని యూనివర్సిటీల నుంచి మనం నేర్చుకోవాల్సింది ఉందని, మౌలిక సదుపాయాలు, పరిశోధన లాంటి అంశాల్లో ఇవి ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో 'ఆటా' ఎలెక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా, గత ప్రెసిడెంట్లు భువనేశ్ భుజాల, రామ్మోహన్ కొండ, జీటీఏ చైర్మన్ కలువల విశ్వేశ్వర్‌రెడ్డి, రవి పల్లా, స్థానిక తెలుగు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

త్వరలో ఘన్‌పూర్‌లో కోర్టు సేవలు

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 22: స్టేషన్‌ఘన్‌పూర్‌కు మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ కోర్టు సేవలు వచ్చే నెలలో అందుబాటులోకి వస్తాయని స్టేషన్‌ఘన్‌పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్ తెలిపారు. ఘన్‌పూర్‌లో కోర్టు ఏర్పాటుకు ఎస్సీ బాలుర వసతిగృహాన్ని ఎంపిక చేయగా అందులో జరుగుతున్న అభివృద్ధి పనులను వివిధ మండలాలకు చెందిన న్యాయవాదులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. భవనం సుందరీకరణ పనులు జరుగుతున్నాయని, పూర్తికాగానే జూలైలో కోర్టు సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. కోర్టు జ్యూడిషియల్ పరిధిలోకి ఘన్‌పూర్, చిలుపూర్, జఫర్‌గడ్, పాలకుర్తి, కొడకండ్ల పోలీస్ స్టేషన్లతో పాటు, ఘన్‌పూర్, పాలకుర్తి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లు వస్తాయని తెలిపారు. న్యాయవాదులు మునిగెల రవీంద్ర, అబ్బాస్ అలీ, ఎస్‌కే షణ్ముకుమారి, నీరటి కార్తీక్, వీవీ రత్నం, సృజన, తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కనకం రమేష్

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం పదోన్నతులు కల్పించాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్



హనుమకొండలోని విద్యుత్ భవన్‌లో మాట్లాడుతున్న హుస్సేన్ నాయక్

హనుమకొండ టౌన్, జూన్ 22: గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ సూచించారు. శనివారం నక్కలగుట్టలోని విద్యుత్‌భవన్‌లో గిరిజన విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డితో హుస్సేన్‌నాయక్ ప్రత్యేకంగా సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా లైజనింగ్ ఆఫీసర్‌ను నియమించి, ఎస్టీ సెల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. గిరిజన ఉద్యోగులపై ఉన్న 20 డీసీ కేసులపై సమీక్ష జరిపి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్స్ మోహన్‌రావు, అశోక్, సదర్‌లాల్, గిరిజన విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ కంపెనీ అధ్యక్షుడు భూక్యా వాలునాయక్, అజ్మీర శ్రీరామ్‌నాయక్, వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు బి.రాజశేఖర్, కేబీ రాజేందర్, స్వామినాయక్, తదితరులు పాల్గొన్నారు.

కమిషనరేట్‌లో ఎస్టీ కేసులపై సమీక్ష

వరంగల్ క్రైం: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ శనివారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయానికి వచ్చారు. అదనపు డీసీపీ రవి కమిషన్ సభ్యుడికి స్వాగతం పలికారు. అనంతరం కమిషనరేట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎస్టీ పెండింగ్ కేసుల వివరాలు, బాధితులకు అందించాల్సిన నష్టపరిహారానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని హుస్సేన్ నాయక్ సూచించారు.

మహదేవపూర్ సీఐపై బదిలీ వేటు

మహదేవపూర్ రూరల్, జూన్ 22: భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ సీఐ రాజేశ్వరరావుపై బదిలీ వేటు పడింది. ఈ మేరకు మల్టీ జోన్-1 ఐజీ రంగనాథ్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రతిని ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు. రెండు నెలల కిందట మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఓ ప్రజాప్రతినిధి డ్యాన్స్ చేసిన సంఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. సందర్భంలో విధుల్లో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ సస్పెండ్ చేయడంతో పాటు ఎస్సై ప్రసాద్‌ను వీఆర్‌కు బదిలీ చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. మహిళా కానిస్టేబుల్‌పై లైంగిక దాడి కేసులో రెండు రోజుల కిందట కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్ అరెస్టు డిస్మస్ అయ్యాడు. ఈరెండు ఘటనలు రెండునెలల వ్యవధిలో ఒకే సర్కిల్ పరిధిలో చోటు చేసుకోవడంతో పర్యవేక్షణ అధికారిగా ఉన్న మహదేవపూర్ సీఐ రాజేశ్వర్‌రావుపై బదిలీ వేటు పడినట్లు తెలుస్తోంది. వరుసగా సంఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో సమర్థంగా విధులు నిర్వర్తించే అధికారికి బాధ్యతలు అప్పగించాలని ఉద్దేశంతో సీఐ రాజేశ్వరరారవును బదిలీ చేసినట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం ఆయన స్థానంలో కొత్తవారికి బాధ్యతలు అప్పగించకపోవడంతో పోస్టింగ్ కోసం పలువురు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గతంలో కాళేశ్వరం, మహదేవపూర్ పీఎస్‌లలో ఎస్సైలుగా పనిచేసి సీఐగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన అధికారులు.. మళ్లీ మహదేవపూర్ సర్కిల్‌లోనే పోస్టింగ్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. వీరితో మరో ఇద్దరు ఇదే సర్కిల్‌లో పోస్టింగ్ కోసం స్థానిక రాజకీయ నాయకుల సహకారంతో ఉప ముఖ్యమంత్రి వద్ద పైరవీ చేస్తున్నట్లు సమాచారం.



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
తారకరామ 70 - కాచిగూడ (తెలుగు 3D)
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (3D తెలుగు)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తెలుగు 3D
హిందీ 3D
తెలుగు 2D
GLOBAL CINEMAS RELEASE



VISHNU VARSHINI CREATIONS THRO MEGANA FILMS 9246585220/8897866661



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00 Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,6.05
SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00



SUPER HIT నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,6.00 Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.00
మెట్రో 70ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70ఎంఎం ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00



PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00am
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30am
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
PARAM JYOTHI FILMS 9848028739



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,6.00 Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శ్రీకృష్ణ 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
DREAM GATE PRODUCTIONS THRO PARAMJYOTHI FILMS 98480 28739



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND 11.00,2.15,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,6.15
RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00 Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound



విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరిస్తున్న పాలిసెట్ జిల్లా కన్వీనర్ డాక్టర్ బైరి ప్రభాకర్

పాలిసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 22: పాలిసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభమైంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్ హెల్ప్‌లైన్ సెంటర్‌లో పాలిసెట్ వరంగల్ జిల్లా కన్వీనర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ శనివారం ప్రారంభించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదటి రోజు మొత్తం 480 మంది విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించినట్లు డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. కాగా, వెయ్యిలోపు ర్యాంకులు సాధించిన 15 మంది విద్యార్థుల తల్లిదండ్రులను కౌన్సెలింగ్ సెంటర్‌లో కన్వీనర్ డాక్టర్ ప్రభాకర్ శాలువాతో సత్కరించారు. విద్యార్థుల లక్ష్యసాధనకు అన్ని విధాలా సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు చూపిస్తున్న శ్రద్ధకు గౌరవంగా తాము ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

డొల్ల కంపెనీల పేరిట మోసం

● జాబ్ గ్యారంటీ పేరిట వసూళ్లు ● డైరెక్టర్లుగా అవకాశం ఇస్తానని దగా ● దిక్కుతోచని స్థితిలో బాధితులు

వరంగల్ క్రైం, జూన్ 22: డొల్ల కంపెనీలు పెట్టి నిరుద్యోగులను మోసం చేసిన ఘటన హనుమకొండలో చోటు చేసుకుంది. లేని కంపెనీలు ఉన్నట్లు పేపర్ల మీద సృష్టించి లక్షలు దండుకుని తప్పించుకుని తిరుగుతున్నాడు ఓ ప్రబుద్ధుడు. సదరు మాయలోడు చేసిన మోసంతో పలువురు నిరుద్యోగులు రోడ్డున పడ్డారు. అతడు చెప్పిన మాయమాటలు నమ్మిన బాధితులు లక్షలు పోగొట్టుకుని ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..

హనుమకొండలోని ఒక ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఒక వ్యక్తి 2017లో హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ప్రారంభించాడు. ఈ క్రమంలో 2020లో ఎథిరాం ప్రైవేటు లిమిటెడ్ కంపెనీని ప్రారంభించి వరంగల్ నగరంలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రెయినింగ్ సెంటర్ ప్రారంభించాడు. స్థానికుల సహకారంతో మడికొండ ఐటీ సెక్టార్‌లో కొంత ప్రభుత్వ స్థలం తీసుకున్నాడు. జాబ్ గ్యారంటీ పేరిట ట్రెయినింగ్ ప్రారంభించి ఒక్కొక్కరి వద్ద రూ.2లక్షలకు పైగా వసూలు చేశాడు. ఇలా.. దాదాపు 100 మంది వద్ద డబ్బులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. ట్రెయినింగ్ పూర్తి అయిన తర్వాత నిరుద్యోగులు ఉద్యోగాలపై నిలదీస్తే తప్పించుకుతిరిగాడు. దీంతో కంపెనీ నిర్వాహకుడిని విద్యార్థులు నిలదీశారు. ఈ విషయమై ఇంజనీరింగ్ కళాశాల ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో నిర్వాహకుడిని ప్రశ్నించారు. కేసు పెడుతామని హెచ్చరించడంతో చెప్పా పెట్టకుండా రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కంపెనీలన్నీ పేపర్లమీదనే ఉన్నట్లు గ్రహించిన బాధితులు.. మోసపోయినట్లు గ్రహించి నిర్వాహకుడి కోసం వెతికినా ఫలితం లేకుండాపోయిందని వాపోతున్నారు. అయితే హైదరాబాద్‌లో వెతికిపట్టుకున్న కొందరు విద్యార్థులను బెదిరించినట్లు సమాచారం. డబ్బులు పోగొట్టుకున్న బాధితులు వారి పేరు చెప్పేందుకు సైతం జంకుతున్నారంటే నిర్వాహకుడు ఏ స్థాయిలో బెదిరింపులకు గురిచేస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు.



భాగస్వామ్యం ఇస్తానని మోసం

ఎథిరాం ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నిర్వాహకుడు ట్రెయినింగ్‌ల పేరిట నిరుద్యోగులను మోసం చేయడంతోపాటు డైరెక్టర్లుగా అవకాశం ఇస్తానని పలువురిని మోసం చేసినట్లు తెలిసింది. పొరుగు దేశంలో ఉన్న స్నేహితుడి వద్ద రూ.25లక్షలు తీసుకున్న సదరు కంపెనీ నిర్వాహకుడు.. మరొకరిని ఇండియాకు పిలిపించి మోసం చేసినట్లు ఆరోపణలున్నాయి. ఇండియాకు వచ్చిన మరో బాధితుడి నుంచి రూ.15లక్షలు తీసుకుని డైరెక్టర్ చేస్తానని మోసం చేయడంతో పాటు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వలేదని బాధితుడు తెలిపాడు. బాధితుడు ప్రస్తుతం హైదరాబాద్‌లో ఒక షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. పొరుగు దేశంలో ఉన్న బాధితుడు హైదరాబాద్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితులు తెలిపారు. హనుమకొండకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఒకరు తన కుమారుడికి ఎథిరాం కంపెనీలో డైరెక్టర్ అవకాశం ఇస్తానంటే రూ.1కోటి వరకు నిర్వాహకుడికి ఇచ్చాడు. ఈ విషయాన్ని స్వయంగా ప్రభుత్వ ఉద్యోగి తెలిపాడు. ఇలాగే మరో ముగ్గురి వద్ద రూ.15లక్షల చొప్పున తీసుకుని సంవత్సరంలో కోటి ఇస్తానని, నెలనెల రూ.1లక్ష వేతనం ఇస్తానని మోసం చేసినట్లు బాధితులు తెలిపారు. తన వద్ద పనిచేసే ఉద్యోగులకు సైతం వేతనాలు ఇచ్చేవాడు కాదనే విమర్శలున్నాయి. సదరు నిర్వాహకుడిపై బాధితులు ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి, జిల్లా జనరల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు.

జాబ్ గ్యారంటీ అని మోసం చేశాడు..

ఎన్.రాహుల్, బాధితుడు



జాబ్ గ్యారంటీ అంటే శిక్షణ కోసం రూ.1లక్ష 50వేల చెల్లించాను. శిక్షణ కూడా ఏమి ఇవ్వలేదు. శిక్షణ కోసం లెక్చరర్స్ కూడా లేరు. మమ్మల్ని యూట్యూబ్‌లో చూసుకుని నేర్చుకోండి అనేవాడు. తొమ్మిది మాసాలు జాబ్ వస్తుందనే ఆశతో టీచింగ్ లేని శిక్షణలో పాల్గొన్నాం. తీరా జాబ్ గురించి ప్రశ్నించే సమయంలో బోర్డు తిప్పేసి వెళ్లాడు. డబ్బులు వసూలు చేసుకునేందుకు ప్రయత్నించాం. ఫలితం లేకుండా పోయింది. జాబ్ కోసం వచ్చి డబ్బులు పోగొట్టుకున్నాం. అతడి జాడ కోసం వెతుకుతున్నాను.

కంటెంట్ తీసుకుని మోసం చేశాడు..

కె.సంతోష్, బాధితుడు



మోసపూరిత మాటలు చెప్పి నేను తయారు చేసిన ఒక సంస్థకు సంబంధించిన కంటెంట్ తీసుకున్నాడు. ఒక సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ తీసుకున్నాడు. నా సర్వీసు తీసుకుని మోసం చేశాడు. అతడి వల్ల రూ.15లక్షలకు పైగా నష్టపోయా. డబ్బులు అడిగితే అనుచరుడితో బెదిరింపులకు పాల్పడుతున్నాడు. లీగల్ నోటీసు ఇచ్చినా, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. అతడిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి.

ప్రైవేటు ఫిర్యాదులు వచ్చాయి..

ఆర్.సంతోష్‌కుమార్, టీఎస్ఐఐసీ, జోనల్ మేనేజర్

ఎథిరాం ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి స్థలం కేటాయించాం. కిందటేడు భవనం పూర్తి చేయాల్సి ఉండగా, గడువు కోరితే మరో సంవత్సరం ఇచ్చాం. ఈ యేడు నెలాఖరులోగా పూర్తి చేయకుంటే నోటీసు ఇచ్చి కేటాయించిన స్థలం రద్దు చేస్తాం. సంస్థ నిర్వాహకుడిపై ప్రైవేటు ఫిర్యాదులు వచ్చాయి. నిర్వాహకుడుకి డబ్బులు ఇచ్చామని, భాగస్వామ్యం ఇస్తానని ఇవ్వలేదని, జాబ్ ఇస్తానని డబ్బులు తీసుకుని మోసం చేశాడని ఫిర్యాదు వచ్చాయి. అవి ప్రైవేటు ఫిర్యాదులు.. మా పరిధిలోవి కావు. కొంతమంది కంపెనీ వివరాలు ఆర్టీఏ కింద కోరితే అందించాం. నిబంధనలు విస్మరిస్తే సదరు నిర్వాహకుడిపై చర్యలు తీసుకుంటాం.

విద్యుత్ పోల్ ఎక్కే పరీక్షకు 12 మంది హాజరు

హనుమకొండ టౌన్, జూన్22: జూనియర్ లైన్‌మెన్ (జేఎల్ఎం) నియామకాల్లో భాగంగా శనివారం హనుమకొండ ములుగురోడ్డులోని నార్తర్న్ పవర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌పీటీఐ)లో 7వ సారి నిర్వహించిన విద్యుత్ స్తంభం ఎక్కే పరీక్షకు ఉమ్మడి జిల్లా నుంచి 16 మందికిగానూ 12 మంది హాజరైనట్లు హనుమకొండ ఎస్ఈ వెంకటరమణ తెలిపారు. డైరెక్టర్ మోహన్‌రావు, వరంగల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, టెక్నికల్ డీఈ ఆనందం, ఎన్‌పీటీఐ డీఈ రాజేందర్ పర్యవేక్షణలో వీడియోగ్రఫీ మధ్య పరీక్ష ముగిసింది. కాగా, కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థుల పేర్లను హనుమకొండ ఎస్ఈ కార్యాలయంలో ప్రదర్శించనున్నట్లు ఎస్ఈ తెలిపారు.

మానుకోటలో యువకుడి అదృశ్యం



పొడకంటి రంజిత్ (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, జూన్ 22 : మహబూబాబాద్ జిల్లా కేంద్రం భవానినగర్‌లో ఈ నెల 10వ తేదీన పొడకంటి రంజిత్ అనే యువకుడు అదృశ్యమయ్యాడని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. హనుమకొండ 57వ డివిజన్ సమ్మయ్యనగర్‌కు చెందిన పొడకంటి వెంకటేశ్వర్లుకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తెను మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి ఇచ్చి కొన్నేళ్ల క్రితం వివాహం జరిపించగా ఈ నెల 10న ఆమె గుండెజబ్బుతో మృతి చెందింది. ఆమె అంత్యక్రియలు నిర్వహించేందుకు చిన్న కొడుకు పొడకంటి రంజిత్‌ను తీసుకుని కుటుంబసభ్యులు మహబూబాబాద్‌కు చేరుకున్నారు. అంత్యక్రియల అనంతరం సాయంత్రం కిరాణషాపుకు వెళ్లి వస్తానని చెప్పిన రంజిత్ రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో వారు బంధువుల ఇండ్లలో వాకబు చేశారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో ఈ నెల 11న తండ్రి వెంకటేశ్వర్లు మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ దేవేందర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వర్సిటీ నిబంధనలు పాటించిన కళాశాలలకే గుర్తింపు

కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి

వర్సిటీ అనుబంధ కళాశాల ప్రిన్సిపాళ్లతో సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి

కేయూ క్యాంపస్, జూన్ 22: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో యూజీసీ నిబంధనల మేరకు నడుచుకునే కళాశాలలకే వర్సిటీ అనుబంధ గుర్తింపును కొనసాగిస్తామని, నిబంధనలు పాటించని కళాశాలల గుర్తింపు రద్దు చేస్తామని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి స్పష్టంచేశారు. వర్సిటీ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్ల సమావేశం శనివారం కేయూ సెనెట్ హాల్‌లో జరిగింది. కేయూ అకడమిక్ ఆడిట్ డీన్ ప్రొఫెసర్ జి.హన్మంతు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రిజిస్ట్రార్ మల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు. వర్సిటీ అనుబంధ కళాశాలలన్నీ బలోపేతం అయినప్పుడే వర్సిటీకి పేరు ప్రఖ్యాతులు వస్తాయని అన్నారు. వర్సిటీ పరిధిలోని కళాశాలలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తామని చెప్పారు. కొత్త కోర్సులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను, సేవలను అందించాలని సూచించారు. బోధన, శిక్షణ, పరిశోధనపై దృష్టి సారించాలని కోరారు. వర్సిటీ ఎంపిక చేసిన ప్రభుత్వ కళాశాలలను పరిశోధన కేంద్రాలుగా అనుమతులు ఇచ్చామన్నారు. ఆటానమస్ పొందిన కళాశాలల పరీక్షల ఫలితాలను ఆడిట్ చేస్తామని వెల్లడించారు. అనేక సమస్యలున్నప్పటికీ పరీక్షల నిర్వహణ పక్బందీగా నిర్వహించి ఫలితాలను సరైన సమయంలో విడుదల చేస్తున్నామని, పేర్కొన్నారు. ప్రభుత్వ అధ్యాపకులు పేపర్ వాల్యూవేషన్‌కు రావాలని కోరారు. వర్సిటీ కింద 297 కళాశాలుండగా, 197 కళాశాల బోధన సిబ్బందిని వర్సిటీ పోర్టల్‌లో నమోదు చేశారని వివరించారు.

డీన్ ప్రొఫెసర్ జి.హన్మంతు మాట్లాడుతూ.. జూన్ 10 నుంచి డిగ్రీ 3, 5వ సెమిస్టర్ క్లాసులు ప్రారంభించినట్లు తెలిపారు. జూలై 1 నుంచి దోస్త్ మేరకు 1వ సెమిస్టర్ క్లాసులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. కళాశాలలు వర్సిటీ ఫీజులు చెల్లించాలని, అధ్యాపకుల రాటిఫికేషన్ చేయించుకోవాలని కోరారు. వర్సిటీ ఆదేశాల మేరకు రికార్డులన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ల్యాబ్ చేయించాలని చెప్పారు. పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి మాట్లాడుతూ.. పరీక్షల నిబంధనలు పాటించాలని, అంతర్గత పరీక్షల, ప్రయోగ పరీక్షలు కచ్చితంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. మాల్‌ప్రాక్టీస్ కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ప్రిన్సిపాళ్లు పరీక్షల విభాగానికి తెలియజేయాలని చెప్పారు. ప్రిన్సిపాళ్లు విద్యార్థులకు పరీక్షల ప్రమోషన్, మాల్‌ప్రాక్టీస్, చాలెంజ్ వాల్యూవేషన్, వాల్యూవేషన్‌తో పాటు బకెట్ సిస్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. అలాగే పరీక్షల విభాగానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడూ విద్యార్థులకు తెలియజేయాలని చెప్పారు. కేయూ ఎన్ఎస్ఎస్ సమన్వయ అధికారి ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ యూనిట్లను మైభారత్ పోర్టల్‌లో నమోదు చేయాలని చెప్పారు. వర్సిటీ పరిధిలో 356 యూనిట్లు సక్రమంగా బ్యాంకు అకౌంట్లను నిర్వహిస్తున్నాయని, మిగతా 77 సక్రమంగా పనిచేయాలని చెప్పారు. కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు స్పోర్ట్స్ ఫీజులు చెల్లిస్తున్నప్పటికీ క్రీడల్లో పాల్గొనడం లేదని అన్నారు. 297 కళాశాలల్లో కేవలం 10/15 కళాశాల విద్యార్థులే స్పోర్ట్స్‌ల్లో పాల్గొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్మానాక్ మేరకు కళాశాలలు క్రీడలు నిర్వహించాలని, క్రీడా అధ్యాపకులను నియమించాలని అన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ పలు సందేహాలను వర్సిటీ అధికారులకు విన్నవించారు. ప్రధానంగా 5వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు నిర్వహించాలని, అతిథి అధ్యాపకుల ఉత్తర్వులు సక్రమంగా ఇవ్వాలని, అల్మానాక్‌లో గ్యాప్ లేకుండా చూడాలని కోరారు. పరీక్షల విభాగం సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాలని కోరారు. పరీక్షల విభాగంలో హెల్ప్‌లైన్ నెంబర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వర్సిటీకి, కాలేజీయేట్ కమిషనరేట్ ఉన్నతాధికారులు సమన్వయం చేసుకోవాలని కోరారు. కేయూ అకడమిక్ విభాగం ఏఆర్ డాక్టర్ కోలా శంకర్ మాట్లాడుతూ.. కళాశాల ప్రారంభమైన 15 రోజుల్లో రీఅడ్మిషన్ పొందాలని చెప్పారు. ఈ సమావేశంలో పీఆర్‌వో డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ వందన సమర్పణ చేయగా, ఏఆర్‌లు హబీబుద్దీన్, ఆర్‌వీ, తొర్రూరు, పరకాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ బొలగాని రాములు, డాక్టర్ కొప్పుల మల్లేశం, డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



APARNA CINEMAS GOLD - NEO MALL NALLAGANDLA, 11:40 a.m., 4:00, 8:00 p.m.
AMB CINEMAS GACHHIBOWLI, 1:35, 7:15 p.m.
PRASADS MULTIPLEX NTR GARDENS, 11:50 a.m., 11:30 p.m.
PVR·INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR, 2:05, 10:50 p.m. | SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 2:35, 11:00 p.m. | NEXT GALLERIA MALL - PANJAGUTTA, 5;25, 10:45 p.m. | MUSARAMBAGH, 2:05, 8:20 p.m. | ATRIUM MALL - GACHIBOWLI, 11:30 a.m., 8:20 p.m. | GVK ONE - BANJARA HILLS, 12:00, 5:40 p.m. | MP MALL - KACHIGUDA, 11:20 a.m., 8:10 p.m. | SATTA NECKLACE MALL - KAVADIGUDA, 2:35 p.m. |
Cinépolis: LULU MALL - KUKATPALLY, 2:15, 7:45 pm | MANTRA MALL - ATTAPUR, 4:50, 8:00 p.m. | SUDHA - SHALIBANDA, 2:55, 8:45, 11:00 p.m. | DSL VIRTUE MALL - UPPAL, 1:20, 3:55 p.m.
GACHHIBOWLI, 2:30, 7:30 p.m.
movieMAX AMR MALL - MOULALI, 11:45 a.m., 5:00 p.m.

విజయవంతమైన 2వ వారం



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఎం.పి మాల్ - కాచిగూడ
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ
సినీ ప్లానెట్ - కొంపల్లి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
ఏషియన్ రాధిక - కాప్రా	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	సుధా - శాలిబండ
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
షా షహెన్‌షా - చింతల్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జె.పి.సినిమాస్ - చందానగర్	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎస్.వి.ఎమ్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిజమ్ మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
అట్రియమ్ - గచ్చిబౌలి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎస్2 నోవు - మల్లాపూర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
కుమార్ 70ఎంఎం - కాచిగూడ	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్	వైజయంతి 70 ఎ/సి - నాచారం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
తాఖ్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	BR హైటెక్ - మాదాపూర్
సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
రంగ70ఎంఎం - జీడిమెట్ల	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
ఈశ్వర్ 70 - అత్తాపూర్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శివశక్తి 70 ఎంఎం - కాప్రా	ముకుంద్ 70 - మేడ్చల్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



WANTED TEACHERS
★ Wanted Teachers to Teach Eng, Sci, SS for Primary and PS, Bio & PET from VIII to X. Come with Resume, Timings : 9:00 am to 3:00 pm. Cont : Creative HS, Kothur, HNK. 9182538110
AJW-7602

WANTED TEACHER
★ Wanted Teachers : To Teach 2nd to 5th Maths, 8th to 10th Physical Science & IIT, Fluence in English, Contact : New Koutilyas SA High School, Kareemabad, WGL, Cell No. 9393949848
AJW-188163

WANTED
★ Wanted Teachers for 1st to 7th Social Studies and 8th to 10 Social Studies, Physics, Sunrise Grammar High School. Cell : 9849732556/9963224527
AJW-188166

WANTED
★ Wanted Incharge / Principal with fluency in Englihs, Computer Teacher for Primary & PrePrimary Teachers. MASSTER HIGH SCHOOL, Fort Warangal. Cell : 8790720106
AJW-188245

WANTED
★ తప్పట్యం ఎంటర్‌ప్రైజెస్ ప్యాకింగ్ చేసిన కిరాణం వస్తువులు తిరిగి అమ్మడానికి 45సం॥ల లోపు ఎంప్లాయిస్ కావలెను. 15000/- జీతం, బైక్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి, బైక్ లేకపోతే కొత్తది కొనివ్వబడును. సం.ప్ర. 8985023543, 9182762080
AJW-188164

WANTED DRIVER'S
★ భవాని ఖార గొర్రెకుంటలో పని చేయడానికి DCM & బొలెరో డ్రైవర్స్ కావలెను. Call Timings : 10-00am to 6-00pm సం.ప్ర. 84980 58893
AJW-188134

వెంటనే కావలెను
★ పవన్ ఎలక్ట్రికల్ షాపులో పని చేయుట కొరకు 1 సం॥ లేక 2 సం॥ల Experience ఉన్న వ్యక్తి కావాలి. పవన్ ఎలక్ట్రికల్ షాపు, సుబేదారి, డి-మార్ట్ ప్రక్కన. సం॥ప్ర॥ 9032875606
AJW-5962

కావలెను
★ మా ఇంట్లో ఇద్దరు పిల్లలని చూసుకుంటూ ఇంట్లో పనిచేసుకుంటూ మా ఇంట్లో ఉండే ఆయమ్మ కావలెను. ఉచిత భోజనం + వసతి సౌకర్యం కలదు. సం॥ప్ర॥ 9849493190
AJW-14248

కావలెను
★ హన్మకొండలో Wagan'R కారు నడుపుటకు Badge మరియు అనుభవమున్న డ్రైవర్ కావలెను. ఉచిత వసతి/భోజనము కల్పించబడును. సెల్ : 9849038142
AJW-14247

కావలెను
★ తిరుమల సర్వీస్ సెంటర్ చింతగట్టు HP పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు Male / Female కావలెను. సం॥ప్ర॥ 8897532699, 8801356203
AJW-188149

ఉచిత కోచింగ్ & మెటీరియల్
★ పేద, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత కోచింగ్ (Hanamkonda) అడ్వాన్స్ లైఫ్ ఫౌండేషన్ వారు ఉచిత ప్రభుత్వ ఉద్యోగ కోచింగ్ & మెటీరియల్ ఇస్తున్నారు. రిజిస్ట్రేషన్ కొరకు సం.ప్ర. 9000544402
AJW-188241

అడ్మిషన్స్‌కి సంప్రదించండి
★ నర్సింగ్, పి.టి., అగ్రికల్చర్, వెటర్నరీ, ఎమ్.ఎల్.టి., డి.ఎమ్.ఎల్.టి., అనస్థీషియా, ఆపరేషన్ థియేటర్, రేడియోగ్రఫీ, అప్తాల్మిక్, ఆప్టోమెట్రీ. అర్హత : SSC, Inter, Degree. Cont : 9177631014
AJW-188142

EDUCATION
★ Study MBBS Abroad, Pursue MBBS at top rated Universities in Russia, Georgia, Vietnam, Kazakhstan & Uzbekistan @ Low fee, MCI & Global recognized: Contact : JASS OVERSEAS CONSULTANTS, Warangal, Phone: 8247533298
AJH-0352

PLOT FOR SALE
★ మామునూర్‌లో కూడా లే అవుట్ రెండు దిశలా చౌరస్తా నుండి మరియు జ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాల ప్రక్క నుండి 800 మీటర్ల దూరంలో పెన్షన్‌పురా డాంబర్ రోడ్డుపై సౌత్ ఫేసింగ్ 263 అమ్మకానికై కలదు. సెల్ : 9032111600.
AJW-159767

PLOTS FOR SALE
★ HNK, KU డ్యాం నుండి రింగ్ రోడ్డుకు 3 Km. దూరంలో GWMC మున్సిపల్ శివారులో తప్పని ధరకు నాన్ లేఅవుట్ 60 ఫీట్ల రోడ్డుకు ఆనుకొని ఉన్న 20 ఫీట్ల రోడ్డులో 240 గ॥, 166 గ॥ ప్లాట్స్ @ రూ॥ 6,500/- అమ్మబడును. సంప్ర॥ 9293920935
AJW-7604

PLOT FOR SALE
★ హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, దేవన్నపేట శుభనందిని Phase-II, Layout Plot అమ్మకం. (రింగ్ రోడ్) సం.ప్ర. 9989418457, 7993085181
AJW-27565

PLOTS FOR SALE
★ ప్రముఖ పుణ్యక్షేత్రం చిల్పూర్ గుట్ట వద్ద Approved KUDA Layout Plots అమ్మకానికి కలవు. గజం కేవలం రూ॥ 5800/- మాత్రమే. సం.ప్ర. 9573689941
AJW-188242

PLOT FOR SALE
★ ములుగు బస్టాండ్, (Opp: Hero Honda Show Room) మెయిన్‌రోడ్డుకు దగ్గరగా 400 చదరపు గజాల ఓపెన్ ప్లాటు అమ్మబడును. సెల్ : 9154248211, 9603058589 (నో బ్రోకర్స్)
AJW-7606

PLOTS FOR SALE
★ Kuda Layout Plots for Sale & Independent Houses for sale. Near Gorrekunta, Pothurajpally, Warangal. Cont : Srikanth. Cell : 7013397258, 8328168015
AJW-188248

PLOT FOR SALE
★ హన్మకొండ హంటర్‌రోడ్‌లోని అభిరామ్ గార్డెన్ ఎదురుగా 300 చ॥గ॥ North, West Cornerbit ప్లాట్ అమ్మబడును. Cont : 9701820288, 9177411080
AJW-188116

PLOTS FOR SALE
★ హన్మకొండ నుండి హైదరాబాద్ వరకు KUDA, DTCP, HMDA, TS RERA అప్రూవ్డ్ కలిగిన వెంచర్లలో Weekend Homes, Resorts కలిగిన Open Plots Villa Plots కలవు. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. సం॥ప్ర॥ 9866222847, 7586757847
AJW-188244

PLOTS FOR SALE
★ Kuda Layout Plots for Sale & Independent Houses for Sale. Near KITS College, Erragattu Gutta, Ambala Road. Contact : Srikanth. Cell : 7013397258, 8328168015
AJW-188247

PLOT FOR SALE
★ HNK SR College, Battupally, KZP-WGL Bye pass Road లో 36x50 or 72x50 Size లో 200 or 400 Sq. Yards LRS కలిగిన Registred Plot for Sale. Cont : 7702571880
AJW-188148

HEALTH CARE
★ ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం.ల సేవలు అందించబడును.. సంప్ర: 6281476205, 9440325526.
AJM-11695

నలంద గోల్డెన్ ఆఫర్
★ ఓపెన్ 10th, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ, అక్టోబర్ పరీక్షలతో 100% పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫైన్‌తో అడ్మిషన్స్ జరుగుచున్నవి. సంప్ర : 8019383310
AJH-002477

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

PLOTS FOR SALE
★ హన్మకొండ వడ్డెపల్లిలోని SBH కాలని 2nd Right Line లో 300 చ.గ. (45x60) South Facing ప్లాట్ అమ్మబడును. Cont : 7981321905, 9440687459
AJW-188146

PLOT FOR SALE
★ హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, ఎల్లాపూర్ గ్రామ శివారులో SPR స్కూల్ ఎదురు Plot అమ్మకానికి కలదు. సం.ప్ర. 9989418457, 7993085181
AJW-27584

PLOT FOR SALE
★ ములుగు రోడ్డు, ఆరేపల్లి NSR & ప్రతిమ హాస్పిటల్‌కు అతి సమీపంలో కమర్షియల్ ప్లాట్లు మరియు వ్యవసాయ భూములు అమ్మబడును/ కొనబడును. సం॥ప్ర॥ 9281131001
AJW-3907

FLAT FOR SALE
★ FLAT FOR SALE HUNTER ROAD, WARANGAL 3BHK FLAT 1970 SFT 2nd FLOOR, WITH WOOD WORK @ YATHIRAJA NILAYAM, GENUINE PERSONS CALL : 98494 55000, 9490022014
AJH-001958

LAND FOR LEASE
★ శ్రీశైలం హైవే అనుకొని ముచ్చెర్ల క్రాస్‌లో 3000 గజాలు DTCP 95X288 FT, 3 పక్కల BT రోడ్డు E/F వ్యాపారాలకు అనుకూలం. సంప్ర: 9441922102
AJH-991

HOUSE FOR SALE
★ హన్మకొండ, భీమారం, సంగమిత్ర కాలనీలో 2 ఇండ్లు 2BHK గలవి. 1 ఇల్లు 200 చ॥గ॥ East Facing మరియు 1 ఇల్లు 200 చ॥గ॥ West Facing గల ఇండ్లు అమ్మబడును. సం.ప్ర. 7981321905, 9440687459
AJW-188147

HOUSE FOR SALE
★ హన్మకొండ కాపువాడలో నెలకు 16000/- కిరాయిలు వస్తున్న 72 గజాల G+2 ఇల్లు మరియు 4 సం॥కిందట కట్టిన 83 గజాల ఇల్లు అమ్మబడును. సం.ప్ర॥ 9440170984
AJW-188246

DUPLEX HOUSE FOR SALE
★ హన్మకొండ శ్రీనగర్ కాలనీలో 208 చ॥ గ॥ North Facing Duplex House అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర॥ 8106542095
AJW-188115

కమర్షియల్ బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును
★ హన్మకొండలోని అలంకార్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లైన్‌లో G+4 Each Floore 1550 Sq.Feet with కమర్షియల్ లిఫ్ట్, గల బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. సం.ప్ర. : 9440505062
AJW-188137

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013, 8978510273
వరంగల్ 9985406150, 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

LEASE / RENT
★ జులైవాడలో 1st Floor 2400 sft (5 Rooms + 3 Halls) కిరాయికి ఇవ్వబడును. Suitable for Offices or Hostel, Etc., Cont : 9959726765
AJW-188138

LEASE / RENT
★ HNK, అదాలత నుండి K.L.N రోడ్డుకు వెళ్ళే మెయిన్ రోడ్ (S.V కాలనీ) రోడ్.నెం 5. 1st, 2nd, 3rd అంతస్తుల భవనం 1650sft కిరాయికి/లీజు ఇవ్వబడును.(న్యూబిల్డింగ్) సెల్ : 9502879612
AJM-11686

TO-LET
★ హన్మకొండ, లైఫ్‌లైన్ హాస్పిటల్ ప్రక్కన గల G+4 (Each Floor 2500 Sft.) గల కమర్షియల్ బిల్డింగ్ ఏదైనా బ్యాంకులకు గాని / ఇన్స్టిట్యూషన్‌కు గాని కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9441821695, 9640434343
AJW-188224

TO-LET
★ వరంగల్ LB నగర్‌లోని మున్సిపల్ పార్క్ ఎదురుగా గల బిల్డింగ్ మొదటి అంతస్తు మరియు 2వ అంతస్తులో గల 2BHK & 3BHK బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. సం.ప్ర. 9866042155
AJW-188162

TO-LET
★ 3 Shutters (720sft) South Facing, at hunter Road Main Road, adjusent to zoopark for Rent with furniture, suitable for electrical, Sanitary & Painting Shop. Cont : 9849652662
AJW-188136

TO-LET
★ లేబర్ కాలని, నర్సంపేట్ మెయిన్ రోడ్ నందు First Floor & Second Floor (Each Floor 800 Sq.Ft) Commercial కు రెంట్‌కు ఇవ్వబడును. Lift సౌకర్యం కలదు. (ఆఫీసులకు, రెస్టారెంట్లకు అనుకూలం). Cont : 7013569048
AJW-188143

స్టార్ హోమ్ కేర్ సర్వీస్
★ స్టార్ హోమ్‌కేర్ వంట, ఇంటి పని చేయుటకు వృద్ధులను, పేషంట్‌లను, చిన్నపిల్లలను 12గం॥/ 24గం॥లు చూసుకొనుటకు మీ ఇంటికే కేర్ టేకర్స్ పంపించబడును. సెల్ : 8186926067/8977263124
AJW-5970

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-188140

డాక్యుమెంట్ పోయినది
★ నేను నా యొక్క ఇంటి సామాను Labour Colony to HNK న్యూ శాయంపేటకి మార్చుచుండగా DCNo. 5542/2014 నంబర్‌గల Document M. Rajanikanth & N. Vijayalaxmi పేరు మీద గల ప్లాట్ నెం.17, 288 చ॥గ॥ గ్రా॥ మడికొండ గల Documents పోయినది. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది నంబర్‌ను సంప్రదించి ఇవ్వగలరు. Cont : 9490379157
AJW-188145

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

రుణమాఫీతో 78,432 రైతులకు లబ్ధి

డీసీసీ బ్యాంకు పరిధిలో మొత్తంగా రూ.529.44కోట్ల మాఫీ

మీడియా సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ సిటీ, జూన్ 22: రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం ద్వారా వరంగల్ ఉమ్మడి జిల్లాలో డీసీసీ బ్యాంకు పరిధిలో 78,432 రైతులకు లబ్ధి చేకూరనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు వెల్లడించారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రుణమాఫీ, లబ్ధి పొందే రైతుల వివరాలను తెలియచేశారు. డీసీసీ పరిధిలోని బ్రాంచిలు, సహకార సంఘాల నుంచి రుణాలు తీసుకున్న రైతులకు ప్రభుత్వ నిర్ణయం ద్వారా గొప్ప ఆర్థిక ప్రయోజనం చేకూరనుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో డీసీసీ బ్యాంకు ద్వారా రుణమాఫీ కలిగే రైతుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందచేసినట్లు చెప్పారు. ఈ విషయంలో పూర్తి పారదర్శకతతో వ్యవహరించినట్లు చెప్పారు. రుణమాఫీ, రైతుల వివరాల గురించి సందేహాలు ఉన్నట్లైతే రైతు, సహకార సంఘాలు తమ ద్వారా నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

డీసీసీ బ్యాంకు, సహకార సంఘాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రుణాలు తీసుకున్న రైతుల్లో 7లక్షల75వేల మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం కలగనుందని చెప్పారు. రూ.5048.01 కోట్ల రుణమాఫీ జరుగనుందని వివరించారు. కేవలం డీసీసీ బ్యాంకులు, సహకార సంఘాల నుంచి రుణాల పొందిన రైతుల రుణాల మాఫీయే ఇంత పెద్ద మొత్తంలో ఉంటే.. ఇక వాణిజ్య ఇతర బ్యాంకుల నుంచి తీసుకున్న రైతులు భారీ మొత్తంలో ఉంటుందన్నారు. ఇంతటి వ్యయభారాన్ని సైతం లెక్క చేయకుండా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండడం అభినందనీయమన్నారు. దేశ చరిత్రలోనే రేవంత్‌రెడ్డి రైతుల పక్షపాతి ముఖ్యమంత్రిగా చిరస్థాయిలో నిలిచిపోతారని కొనియాడారు. గత ప్రభుత్వం దశల వారిగా రుణమాఫీ నిర్ణయాలు ప్రకటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం సాహసోపేతమైనదిగా అభివర్ణించారు.

నేడు 'రేపటి వెలుగు' పుస్తకాల ఆవిష్కరణ

జనగామ కల్చరల్, జూన్ 22: కవులు కళాకారుల ఐక్యవేదిక, శ్రీశ్రీ కళావేదిక జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో లగిశెట్టి ప్రభాకర్ రచించిన 'రేపటి వెలుగు, నవ్యనానీలు' పుస్తకాలను ఈ నెల 23న ఆవిష్కరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు విజయ ఫంక్షన్ హాల్‌లో జరిగే కార్యక్రమానికి ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ అధ్యక్షత వహిస్తారన్నారు. ప్రముఖ కవులు తగుళ్ల గోపాల్, సుజాత, దాసోజు లలిత, కోడం కుమారస్వామి తదితరులు పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో రచయిత లగిశెట్టి ప్రభాకర్, జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్, వేముల సదానందం, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్‌కుమార్ గౌడ్, లగిశెట్టి కృష్ణ, గర్దాస్ మురళి, పరకాల శ్రీనివాస్, ఏలె సురేష్, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

రేపు క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపికలు

జఫర్‌గడ్, జూన్ 22 : క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం ఈనెల 24వ తేదీన విద్యార్థులకు మండల స్థాయి ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి ఎండి.పర్వేజ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను తిమ్మంపేట జడ్పీ హైస్కూల్‌లో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రైవేట్ పాఠశాలల్లో 4వ తరగతి చదువుతూ ఉండాలి. సెప్టెంబరు 1, 2015 నుంచి ఆగస్టు 31, 2016 మధ్యలో జన్మించిన వారై ఉండాలి. అభ్యర్థులకు ఎత్తు, బరువు, 30 మీటర్ల పరుగు, స్టాండింగ్ లాంగ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6, 10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్‌లు, పోటీలు నిర్వహిస్తారు. విద్యాసంబంధిత ధ్రువపత్రాలు వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

సాగు సీజన్.. స్కూళ్లు ఓపెన్!

- తడిసిమోపెడవుతున్న ఖర్చులు
- మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం





దేవరుప్పుల, జూన్ 22: జూన్, జూలై నెలలు అంటే సామాన్యులు భయపడే పరిస్థితి తలెత్తుతోంది. జూన్ నెల మొదటి వారం నుంచి వ్యవసాయానికి పెట్టుబడుల కాలం. పిల్లల చదువులకోసం అన్ని రకాల ఖర్చుల కలిసి తడిసి మోపెడవుతున్నాయి. ఈనేపథ్యంలో సామాన్య ప్రజలు జూన్ వచ్చిందంటే దిక్కులు చూడాల్సిన పరిస్థితులు నెలకొంటోంది. మృగశిర కార్తె నుంచి ఖర్చులు మొదలయ్యాయి. వాతావరణం చల్లబడుతున్న తరుణంలో సామాన్యులకు మాత్రం జూన్, జూలై మాసం ముచ్చెమటలు పట్టిస్తాయి. దిగువ మధ్య తరగతి వ్యవసాయ ఆధార కుటుంబాల ప్రజానీకం ఖర్చులకు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

అన్నదాత పరిస్థితి ఆగమ్య గోచరమే..

జిల్లాలో మొత్తం 1,79,735 మంది రైతులు ఉన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పంటలకు పెట్టుబడి కాలం. వ్యవసాయ పంట భూములను చదునుచేసి, దుక్కిదున్ని విత్తనాలకు, ఎరువులకు పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే వ్యవసాయదారులు దుక్కులు దున్ని విత్తనాలు విత్తడం, గుంటుకలు తోలడం, నారు మడులు పోసుకొని నాట్లు వేయటం ప్రారంభించారు. కనీసం ఎకరానికి రూ. 30వేలు పెట్టుబడి అవసరం. ఐదెకరాలు ఉన్న రైతు దాదాపు లక్షా యాభై వేలు డబ్బు వెచ్చించాల్సి ఉంటుంది. రైతు భరోసా కింద ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయం వస్తున్నా కూడా అది సరైన సమయానికి చేతికందడం లేదు. పైగా బ్యాంకుల రుణాలు కూడా అవసరమైన సమయానికి అందడం లేదు. దీంతో రైతులు ఒకవైపు బ్యాంకుల చుట్టూ తిరుగుతూనే మరోవైపు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

పిల్లల బడిఫీజులు భారం..

జిల్లాలో దాదాపు 120కి పైగా ప్రైవేటు పాఠశాలు, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగు కళాశాలు ఉన్నాయి. గ్రామీణ, మండల స్థాయిలో కొంత మేర తక్కువ ఫీజులు వసూలు చేస్తుండగా, పట్టణ ప్రాంతాల్లో ఫీజులు ఎక్కువ మొత్తంలో ఉన్నాయి. ప్రీ ప్రైమరీ తరగతులకు రూ. 30వేలకు పైగా, ప్రైమరీకి 40వేలు, హైస్కూల్‌కు 50వేల వరకు ఫీజులు ఉన్నాయి. ఏటా 10నుంచి 20శాతం వరకు ఫీజులు పెరుగుతుండటంతో తల్లిదండ్రులపై భారం పడుతోంది. దీనికితోడు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్కులు, యూనిఫాామ్, బ్యాగులు, స్టడీ మెటీరియల్ ఇతర ఖర్చులతో తల్లిదండ్రులపై భారం పెరుగుతోంది. ప్రైవేటు ఉద్యోగం చేసుకునే తల్లిదండ్రులు, చిన్నా చితకా, చిరు వ్యాపారాలు చేసుకునే వారిపై బడిఫీజుల భారం మరింత ఎక్కువగా కనిపిస్తోంది.

రైతుభరోసా ఇచ్చినా భారం తగ్గేది..

-లావుడ్యా ఉపేందర్, రైతు, ధర్మాపురం



పంటలకు పెట్టుబడి సమయంలో ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చినా కూడా కొంత భారం తగ్గేది. పిల్లల స్కూల్ ఫీజుల సమయం, వ్యవసాయ పెట్టుబడుల సమయం ఒకేసారి కావటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవటంతో బ్యాంకు వాళ్లు మళ్లీ రుణం ఇవ్వటం లేదు. ప్రైవేటుగా అప్పులు తెచ్చుకుని పెట్టుబడులు, పిల్లల ఫీజులు కట్టుకునే పరిస్థితి వచ్చింది.

ఖర్చుల భారం ఇలా..

ప్రైవేటు చదువులకు ఖర్చులు
అడ్మిషన్ ఫీజు రూ. 5నుంచి 7వేలు
స్కూల్, ట్యూషన్ ఫీజు:
రూ. 15నుంచి 30వేలు
పుస్తకాలకు రూ. 4నుంచి 8వేలు
బస్సు రవాణా కోసం:
రూ. 16నుంచి 20 వేలు
హాస్టల్ వసతికి:
రూ. 40నుంచి 70వేలు

సాగు పెట్టుబడి ఎకరాకు ఇలా..

పత్తి విత్తనాలు రూ. 2వేలు
దుక్కి సన్నద్ధత కోసం రూ. 6నుంచి 8వేలు
కూలీల ఖర్చు రూ. 3వేలు
ఎరువుల ఖర్చుకు రూ. 6వేలు
పురుగుమందుల ఖర్చుకు రూ. 16వేలు
పత్తి తీయడానికి రూ. 4వేలు
మొత్తం సుమారు రూ. 40వేలు
వరికి ఖర్చు రూ.60వేలు
మొక్కజొన్న సాగుకు ఖర్చు రూ. 35వేలు

రెండు వైపులా భారం..

భానోతు యాకూబ్, దేవునిగుట్టతండ



జూన్ వచ్చిందంటే రెండు వైపులా పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. ఒకవైపు పిల్లల చదువులపై, మరోవైపు పంట పెట్టుబడులు. ఇలా ఒకేసారి ఖర్చు పెట్టాల్సి రావటంతో భారం పడుతోంది. ఏటా వేసవి సెలవులు పూర్తి అవుతున్నాయంటే తీవ్ర మానసిక ఒత్తిడి కలుగుతోంది.

ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన గడ్డం సమ్మయ్య



ఎంపీ కడియం కావ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గడ్డం సమ్మయ్య

దేవరుప్పుల, జూన్ 22: వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య మర్యాద పూర్వకంగా కలిసారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందున కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమ్మయ్యను ఆమె శాలువాతో సత్కరించారు. ఆ తర్వాత ఎంపీ కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు రావటం జిల్లాకే గర్వ కారణమన్నారు. సమ్మయ్యకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

ఎంపీ కావ్యకు తీగారం నేతల వినతి

జఫర్‌గడ్: తీగారం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ఆ గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు వరంగల్ ఎంపీ కడియం కావ్యను కోరారు. శనివారం వారు కావ్యను హన్మకొండలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరగా, అందుకు కావ్య సానుకూలంగా స్పందించినట్లు నేతలు తెలిపారు. వారిలో తీగారం మాజీ సర్పంచ్‌లు గోనె జయపాల్‌రెడ్డి, ఎల్మకంటి శ్రీనివాస్, నాయకులు గోనె రాజేశ్, గడ్డం రవిందర్, సముద్రాల కుమారస్వామి, కదారి బిక్షపతి, కలకోట స్వామి, అనుముల సంపత్, ఎరుకుల రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కొయ్యడ రచన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబానికి శనివారం రూ.2.50 లక్షల ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ పోటీలలో ఛాగల్లు విద్యార్థుల ప్రతిభ

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 22: ఎన్‌సీసీ తెలంగాణ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ భద్రకాళీ బండ్‌పై నిర్వహించిన ఉమ్మడి వరంగల్ స్థాయి పోటీల్లో ఛాగల్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటి బహుమతులు పొందారని ఏఎన్‌ఓ శాంతి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరుణ్ సందేశ్, శ్రీగణేష్, వర్షితలు పోస్టర్ మేకింగ్, స్లోగన్ రైటింగ్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారని తెలిపారు. కాగా వరంగల్ భద్రకాళి బండ్ పైన శనివారం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో బెటాలియన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు, హెచ్ఎం అభినందించినట్లు తెలిపారు.



బహుమతులు అందుకున్న విద్యార్థులు

హిందీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నర్మెట, జూన్ 22 : నర్మెట మండలకేంద్రంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలలో హిందీ సబ్జెక్టు బోధించుటకు తాత్కలిక ప్రాతిపదికన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ టి. శరత్‌కుమార్ శనివారం తెలిపారు. బీఈడీలో హిందీ మెథడాలజి, హెచ్‌పీటీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 26వ తేదిలోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపికైన వారికి నెలకు రూ. 18,600 గౌరవ వేతనం ఉంటుందన్నారు. వివరాల కోసం 9676598411 ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జనగామ కల్చరల్, జూన్ 22: విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్లు తొలగించేందుకు గాను ఈ నెల 23వ తేదీ ఆదివారం జనగామ పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బాలాజీనగర్, జ్యోతినగర్, కళ్లెం కమాన్, సెయింట్ మేరీస్ ఏరియా, కోటి రత్న హాస్పిటల్ సంబందిత ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోలీసులకు ప్రతిభా పురస్కార్

వరంగల్ క్రైం, జూన్ 22: విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరధిలోని పోలీసులకు ప్రతిభా పురస్కార్ అవార్డులు ప్రకటించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఉత్తమ సేవా పతకం టి.యాదగిరి (హెడ్ కానిస్టేబుల్, ఆర్మ్‌డ్ రిజర్వ్), సేవా పథకాలు కె.శ్రీధర్‌రావు (ఇన్స్‌పెక్టర్), ఎం.డి.సాధిక్ (హెడ్ కానిస్టేబుల్ ఏఆర్), ఎం.భిక్షపతి (కానిస్టేబుల్, ఏఆర్), జి.శ్రీనివాస్ (కానిస్టుబుల్, ఏఆర్) పథకాలు పొందారు. 2023-24 సంవత్సరానికి ఎంపికైన వీరు ఆగష్టు 15న పురస్కారాలు అందుకోనున్నారు.

సీసీ రోడ్లను పరిశీలించిన ఎంపీపీ

లింగాలఘణపురం, జూన్ 22: మండలంలోని నెల్లుట్లలో కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన రూ. కోటి నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ నిర్మాణాలను శనివారం స్థానిక ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణపనులతో పాటుగా అండర్‌డ్రైనేజీ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తిచేసినందుకు సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఏఈ శ్రీనివాస్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంట ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

డీసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

జనగామ రూరల్, జూన్ 22: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీగా రాజమహేంద్ర నాయక్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో శనివారం జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీపీని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. డీసీపీని కలిసిన వారిలో చిగురు విజయ్ కుమార్, జాయ మల్లేష్, మంగ లక్ష్మణ్, భాస్కర్, వెంకటేష్, శ్యామ్, అఖిల్ తదితరులు ఉన్నారు.

మండలస్థాయిలో విద్యార్థుల ఎంపిక

జనగామ కల్చరల్, జూన్ 23: తెలంగాణ క్రీడా పాఠశాలకు మండల స్థాయిలో విద్యార్థులను ఎంపిక చేసినట్లు జనగామ మండల నోడల్ అధికారి వంగాల రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశానికి జరిగిన ఎంపికలో నలుగురు విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. ఎంపికైన వారు ఈ నెల 29న ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు నరేందర్ గౌడ్, మనోజ్‌కుమార్, కుద్దూస్, రవికుమార్, హనుమంతరావు, సుశీల, జ్యోతి, కుమార్, కిషన్, మాధవి పాల్గొన్నారు.

కేబుల్ వైరు చోరీ

రఘునాథపల్లి, జూన్ 22: మండల కేంద్రంలోని రైల్వే లైన్ పక్కన దొడ్డి గుట్ట రాములోరి ఆలయం సమీపంలో ఉన్న సుమారు 20 మంది రైతుల వ్యవసాయ బోరుబావులకు సంబంధించిన కేబుల్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి దొంగలించారు. ఒక్కొక్క బోరుబావి వద్ద సుమారు నాలుగు నుండి ఐదు మీటర్ల కేబుల్ వైరు చోరీకి గురైంది. కేబుల్ వైరు దొంగలను పట్టుకొని శిక్షించాలని బాధిత రైతులు పోలీసులను కోరుతున్నారు.

బీజేపీ నాయకుడి పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 22: మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన నారబోయిన గోపాల్ ఇటీవల అనారోగ్యానికి గురై హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స జరుగగా విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ శనివారం ఆస్పత్రిని సందర్శించి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి బాధితుడికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.



జనగామ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



బచ్చన్నపేటలో..

కాంగ్రెస్ నాయకుల సంబరాలు


జనగామ కల్చరల్, జూన్ 23: రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తూ కేబినేట్‌లో ఆమోదించినందున సంతోషం వ్యక్తం చేస్తూ శనివారం జనగామ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతు రుణమాఫీకి కట్టుబడి ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. అదే తరహాలో ఆరు గ్యారెంటీలను సైతం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రాజమౌళి, సర్వాల నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, బడికె ఇందిర, బనుక శివరాజ్ యాదవ్, వంగాల కళ్యాణి మల్లారెడ్డి, నిమ్మతి మహేందర్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, లింగాల నర్సిరెడ్డి, గాదెపాక రాంచంద్రం, బొట్ల నర్సింగరావు, రవి, మోటె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసే కార్యక్రమాన్ని జూలై నుంచి ప్రారంభిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం బచ్చన్నపేటలో సీఎం ఫ్లెక్సీకి కాంగ్రెస్ నేతలు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని మరోసారి రుజువు చేసిందన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీష్‌రావు అందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు నిడిగొండ శ్రీనివాస్, నల్లగోని బాలకిషన్ గౌడ్, మాసపేట రవీందర్ రెడ్డి, గిద్దెల రమేష్, నారాయణ రెడ్డి, జంగిటి నరేష్, దిడిగె రమేష్, జిల్లా సందీప్, తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల కన్నీరు తుడుస్తున్న సీఎం: కొమ్మూరి

జనగామ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసాతో రైతన్న కన్నీరు తుడుస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను అందుకుంటారని తెలిపారు. సీఎం ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ప్రకటించడం రాజకీయ నిర్ణయాలలో ఒక మైలురాయి వంటిది అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినటువంటి ప్రజల కోసం సంక్షేమం తప్ప వేరే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు.

ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలి



ఎస్టీ కమిషన్ సభ్యుడు కిషన్ నాయక్‌కు వినతి పత్రం అందిస్తున్న గిరిజన సంఘాల నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జూన్ 22: స్టేషన్ ఘన్‌పూర్‌లో ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని గిరిజన సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం ఈ మేరకు హన్మకొండలో ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ లకావత్ చిరంజీవి నాయక్ మాట్లాడారు. శివునిపల్లి ఎస్టీ కాలనీ వద్ద 2005లో రూ.25 లక్షలతో ఎస్టీ బాలుర హాస్టల్ కోసం భవన నిర్మాణం చేపట్టారన్నారు. నిధులు సరిపోక పోవడంతో ఇప్పటికీ భవనం అసంపూర్తిగా మిగిలి పోయిందన్నారు. వెంటనే ప్రభుత్వం భవనం పూర్తి చేసి బాలుర ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తండాలలో పదవ తరగతి వరకు విద్య అందుబాటులో లేక ఎస్టీ విద్యార్థులు మండల కేంద్రాలకు రవాణ సౌకర్యం సరిగా లేక మధ్యలోనే చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్, గిరిజన నాయకులు ఎ.వెంకట్ నాయక్, బి.భాస్కర్ నాయక్, ఎం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో ఆర్డీవో తనిఖీ

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 22: డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆర్డీవో వెంకన్న శనివారం తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు ఆస్పత్రిని తనిఖీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆస్పత్రిలో విధులు నిర్వహించే వారు నిర్లక్ష్యం వహించవద్దు అని, విధులకు గైర్హాజరైతే సంబంధిత సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధీర్‌కుమార్, వైద్యులు డాక్టర్ శంకర్, జనార్ధన్, సుమన్, ప్రసన్న కృష్ణ, రవి, సంధ్య, రజని, సాంబయ్య ఆర్‌బిలు అర్జున్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

నర్మెట, జూన్ 22 : జనగామ నుంచి నర్మెట మీదుగా మచ్చుపహాడ్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ శనివారం జనగామ డిపో మేనేజర్‌కు మచ్చుపహాడ్ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మచ్చుపహాడ్ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈవిషయం డిపో మేనేజర్‌కు వివరించగా సానుకూలంగా స్పందించి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ నాయకుడు పరీదుల లింగరాజు, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు బుర్ర నరేష్, మచ్చుపహాడ్ గ్రామ అధ్యక్షుడు జడల రమేష్, నాయకులు కొంపెల్లి రాజు, లింగాల ప్రశాంత్, లోక్యతండ కాంగ్రెస్ నాయకులు ధరావత్ శ్రీను, కొర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు ధ్వంసం

తరిగొప్పుల, జూన్ 22: మండలంలోని అంకుషాపూర్ - మాన్‌సింగ్‌తండ గ్రామాల మధ్య నాటిన 200 హరితహారం మొక్కలను శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న మండల అభివృద్ధి అధికారి ఆలేటి దేవేందర్‌రెడ్డి శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధ్యులపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం సుమారుగా 400 మొక్కలు నాటి సంరక్షకులను కెటాయించి ఏపుగా పెచామన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి పచ్చదనం కోసం నాటిన చెట్లలో సుమారుగా 200 చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా తాము పరిశీలించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఈసీ లింగయ్య, టీఏలు రంజిత్, మహేష్, కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపల్లి, జూన్ 22: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ కాసర్ల లక్ష్మయ్య తన అనుచరులతో కలిసి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర సహకారంతో సుమారు రూ.100 కోట్ల నిధుల ద్వారా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, దిలిప్ రెడ్డి, పోకల శ్రీనివాస్, షబ్బీర్ మియా,యాదగిరి, యాకుబ్, చింత నరేష్, పులి కార్తీక్, దొరగొల్ల గట్టయ్య, ఎండి.గౌస్‌మియా, గ్యార నర్సింగం, పోశెట్టి, మేడిపల్లి నరేష్ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

బచ్చన్నపేట, జూన్ 22: తెలంగాణ ఆదర్శ పాఠశాల బచ్చన్నపేటలో 6, 7 తరగతులతో పాటు జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీలో గల ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ క్రిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 24న స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నందున ఆసక్తి గల విద్యార్థులు సంప్రదించాలని కోరారు.


నోట్‌బుక్స్ అందించిన స్వచ్ఛంద సంస్థ



ఇబ్రహీంపూర్ పాఠశాలలో నోట్‌బుక్స్ అందుకున్న విద్యార్థులు

రఘునాథపల్లి, జూన్ 22: మండలంలోని ఇబ్రహీంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలలోని సుమారు 150 మంది విద్యార్థులకు వసుధ స్వచ్ఛంద సంస్థ అందించిన నోట్‌బుక్స్‌ను శనివారం ఎంపీపీ మేకల వరలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజుననే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు యూనిఫాంలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి, దొరగొల్ల యాదగిరి, పోకల శ్రీనివాస్, గౌస్‌మియా, యాకుబ్, లక్ష్మయ్య, కో-ఆప్షన్ మెంబర్ షబ్బీర్ మియా, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంలు శాంతకుమారి, వై.సుందరి పాల్గొన్నారు.

వేడుకగా వేంకటేశ్వర స్వామి వార కల్యాణం



వేంకటేశ్వరుడి కల్యాణం జరిపిస్తున్న పూజారులు

చిలుపూర్, జూన్ 22: చిలుపూర్ గుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి వార కల్యాణాన్ని శనివారం వేడుకగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో చేపట్టిన కళ్యాణ మహోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కాగా, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యుల వేదమంత్రాల మధ్య వేంకటేశ్వర స్వామి - పద్మావతి అమ్మవార్ల కల్యాణ వేడుకలను వైభవంగా ముగించారు. అనంతరం కల్యాణంలో కూర్చున్న కుటుంబాలకు స్వామివారి శేష వస్త్రాలతో పాటు, తీర్థప్రసాదాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో లక్ష్మీప్రసన్న, స్వామివారి నిత్యసేవకులు, ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు, సంగోజు మోహనాచారి, జూనియర్ అసిస్టెంట్ ఆడెపు రమేష్, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, విశాల్, గాదె రాజశేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.